

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 30 ఏప్రిల్ 2025 | పేజీలు : 04


## రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడి




**గుత్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

గుత్తి రైల్వే జంక్షన్ అవుటర్ లో నిలిపి ఉన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ లో దుండగులు దోపిడీకి పాల్పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ నుండి తిరుపతికి వెళ్లే రాయలసీమ ఎక్స్‌ప్రెస్ 12794 ను రైల్వే జంక్షన్ దగ్గర అవుటర్ లో నిలిపివేశారు. అమరావతి ఎక్స్‌ప్రెస్ వెళ్ళటానికి అనుకూలంగా రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ను నిలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత దా దాపు 10 మంది దుండగులు దోపిడికి పాల్పడ్డారు. రైలులోని కంపార్ట్మెంట్లు S1, S2, S5 లలో ప్రయాణికుల వద్ద దోపిడీకి పాల్పడి దాదాపు 30 తులాల మేర బంగారు ఆభరణాలు అపహరించినట్లు సమాచారం. ఈ సంఘటనలో కర్ణాటక రాష్ట్రం రాయచూరు, ఆంధ్రలో ని కడప, తిరుపతి ప్రాంతాలకు చెందిన దాదాపు 10 మందిపై దుండగులు విచక్షనా రహితంగా దాడి చేసి దోపిడీకి పాల్పడ్డారు. ఈ సంఘటనపై బాధితులు తిరుపతి రైల్వే స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. జీఆర్పి అధికారులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రాయితీతో పన్ను చెల్లించడానికి నేడే ఆఖరు

**అనంతపురం ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

నగర ప్రజలు ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లించడానికి ప్రభుత్వం ఇచ్చిన రాయితీ గడువు బుధవారంతో ముగియనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి మార్చి 31లోపు గతంలో పెండింగ్ ఉన్న పన్నులకు 50 శాతం వడ్డీ మాఫీ, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటిపన్ను, ఖాళీస్థల పన్ను 5శాతం రాయితీ కల్పించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ మేరకు ప్రభుత్వం ఇచ్చిన గడువు బుధవారం అర్ధరాత్రి 12గంటల వరకు వెబ్‌సైట్ ద్వారా కట్టవచ్చు. అదే విధంగా నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్లతో పాటు, నగరంలోని పలు సచివాయాలల్లోని ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ బి.బాలాస్వామి మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశాడు.


అంగన్వాడీలకు కుళ్లిన గుడ్లు, సైజు లేని గుడ్లు సరఫరా


మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈగల్ టీం
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

4 >>

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళదాం







## ఆర్డీటీకి అండగా మేమున్నాం..

- ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌ను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై ఆర్డీటీ కార్యాలయంలో చర్చ
- ముఖ్యమంత్రిని కలిసి పరిస్థితిని వివరిస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



మాంఛో ఫెర్రర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తదితరులు

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

ఆర్డీటీ సంస్థకు విదేశీ నిధులు ఆగిపోయిన అంశం నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌ను కలిశారు. అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి ఆయన ఆర్డీటీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మాంఛో ఫెర్రర్‌ను కలిసి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సి.ఆర్.ఏ) రెన్యూవల్ కాకపోవడంపై చర్చించారు. గత 3 సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలన్నింటిని తెలుసుకున్నారు. ఆర్డీటీలో ఇప్పటి వరకు నిధులు లేని కారణంగా ఆగుతున్న సేవా కార్యక్రమాలు గురించి ఆరా తీశారు. ఆర్డీటీ సంస్థ జిల్లాకు ఒక వరం లాంటిందని ఈ విషయంలో సంస్థకు మేము అండగా ఉంటామని మాంచోతో దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇప్పటికే జిల్లా ఎమ్మెల్యే లంతా చర్చించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుని కలుస్తున్నట్టు వివరించారు. మే 2న ప్రధాని మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో ఆయన దృష్టికి ఆర్డీటీ అంశాన్ని తీసుకెళ్తామని దగ్గుపాటి అన్నారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయి ఆ సంస్థ నిధులు యధావిధిగా వచ్చే వరకు తాము విశ్రమించమని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జె.ఎం. బాషా టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాడపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డి మధ్య పొలిటికల్ వార్

- తూట్రాళ్లపల్లి వద్ద మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని అడ్డుకున్న పోలీసులు - కండ్లగూడూరుకు డిన్నర్ కి పెద్దారెడ్డిని పంపని పోలీసులు
- అనంతపురంలో ఆర్డిటికీ మద్దతుగా పాల్గొన్న జెసి ప్రభాకర్ - కండ్ల గూడూరులో వెళ్లిన జేసీ వేడెక్కిన రాజకీయం

**అనంతపురం, ఏప్రిల్ 29 (ప్రభాత వార్తా బ్యూరో)**



పెద్దవడుగూరు మండలం తూటాలపల్లిలో మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకుంటున్న దృశ్యం




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి (వైసీపీ ), జేసీ ప్రభాకర్ రెడ్డి (టిడిపి) వర్గాల మధ్య మళ్ళీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. పెద్దవడుగూరు మండలం మండలం కండ్ల గూడూరు లో ఒక వైసీపీ నాయకుడు ఏర్పాటుచేసిన విందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెళుతుండగా పోలీస్ అడ్డుకున్నారు. అదే ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి వస్తున్నాడని పోలీసులు చెబుతూ మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి అడ్డుకోవడం, డిన్నర్ కి వెళ్ళకుండా వెనక్కి పంపడం వివాదమైంది. పోలీసులతో మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వాగ్వివాదానికి దిగి నిరసన చేయాల్సి వచ్చింది. ఈ సమయంలో అనంతపురం లో ఆర్డిటికీ మద్దతుగా అనంతపురంలో మాజీ ఎమ్మెల్యే, తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఒక కార్యక్రమంలో పాల్గొని పెద్దవడుగూరు మండలానికి వచ్చాడు. జేసీ గూడ తిరుగు ప్రయాణంలో కండ్ల గూడూరు కు రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి . పెద్దవడుగురు మండలం దిమ్మగుడిలో



ఆర్డిటి డైరెక్టర్ మంచో ఫెర్రర్‌ను జేసీ కలిసిన దృశ్యం

జెసి వాహనాలు వెళ్లకుండా పోలీసులు కట్టెలు అడ్డంపెట్టినట్లు సమాచారం. తూట్రాళ్ల పల్లె వద్ద నుంచి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని పోలీసులు వెనక్కి పంపడంలో ఆయన చివరకు ఎల్లనూరు మండలం మండలం తిమ్మంపల్లికి వెళ్లినట్లు తెలిసింది.. ఆ తర్వాత పెద్దవడూరు మండలం దిమ్మ గుడి నుంచి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని పెద్దపప్పూరు మండలం మీదుగా తాడపత్రి పట్టణానికి వెళ్లినట్లు సమాచారం. తాడపత్రి నియోజకవర్గంలో గత రెండు వారాలుగా ప్రశాంతంగా ఉన్న వాతావరణం మళ్లీ తీవ్ర రూపం దాల్చింది. దీంతో వైసిపి,టిడిపి వర్గాల మధ్య

మిగతా 2లో...

## పెద్దవడుగూరులోకి పెద్దారెడ్డికి ప్రవేశం లేదు..!

- పెద్దవడుగూరులోకి పెద్దారెడ్డిని ప్రవేశించనివ్వని పోలీసులు
- పెద్దారెడ్డి గంటసేపు ప్రతిఘటించినా దక్కని ప్రవేశం

**తాడిపత్రి, ఏప్రెల్ 29, ప్రభాతవార్త:**



బోగాలకట్ట వద్ద మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని అడ్డగించిన పోలీసులు

తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దవడుగూరు మండలం కండ్లగూడూరు గ్రామానికి బయలు దేరిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెదారెడ్డిని పోలీసులు మంగళవారం అడ్డుకొని వెనక్కు పంపారు. కండ్ల గూడూరులో తన అనుచరుడు నిర్వహిస్తున్న విందుకు హాజరు కావడానికి బోగాలకట్ట మీదుగా పెద్దవడుగూరు మండలంలోకి ప్రవేశిస్తుం డగా సీఐ రామసుబ్బయ్య, ఎస్సై నాగేంద్ర ప్రసాద్, వెంకట రమణయ్య తదితర పోలీసు అధికారులు అడ్డుకున్నారు. అనంతపురం నుంచి కండ్లగూడూరు మీదుగా తన అనుచరులతో జేసీ ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రికి వస్తున్నట్లు సమాచారం రావడంతో శాంతిభద్రతల దృష్ట్యా పర్యటనను విరమించుకొని వెనక్కు వెళ్లాలలని సీఐ రామసుబ్బయ్య పెద్దా రెడ్డి నికోరారు. దీనికి బదులుగా పెద్దారెడ్డి ససేమిరా అంటూ అక్కడికే మంచం తెప్పించుకొని బైఠాయించారు. నా నియోజకవర్గంలో పర్యటించ డానికి మీ అనుమతి దేనికంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న యాడికి, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు మండలాల వైసీసీ నాయకులు, కార్య కర్తలు సంఘటనా స్థలానికి పెద్దఎత్తున చేరుకున్నారు. పరిస్థితి చేయిజారి పోతోందని గ్రహించిన సీఐ రామ సుబ్బయ్య పెద్దారెడ్డిని అక్కడి నుంచి వెళ్లిపోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పెద్దవడుగూరు ఎస్సై ఆంజినేయులుపై పెద్దారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్దవడుగూరు మండలంలోని తమ అనుచరులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ ఆరోపించారు. ఈరోజు కండ్లగూడూరుకు పోవాల్సిందేనంటూ పెద్దారెడ్డి పట్టుపట్టడంతో ప్రత్యేక పోలీసు బలగాలను పిలిపించిన సీఐ బలవంతంగా మాజీ ఎమ్మెల్యేను వాహనం ఎక్కించి అక్కడి నుంచి తిమ్మంపల్లికి పంపారు.

## పరిశ్రమల ఏర్పాటుకు స్వర్గధామం రాయదుర్గం

- ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అన్ని రకాలుగా సహకరిస్తాం
- ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు - పరిశ్రమల ఏర్పాటుకు రాయదుర్గం అనుకూలం
- జిల్లాలో నూతనంగా పరిశ్రమల ఏర్పాటుకు విచ్చేసేవారికి భూ కేటాయింపుల కోసం ల్యాండ్ బ్యాంకును ఏర్పాటు చేశాం - జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



టెక్స్‌టైల్ పార్కులో జీన్స్ తయారీ పరిశ్రమలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ విప్ కాలువ


**రాయదుర్గం, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త):**

పరిశ్రమల ఏర్పాటుకు రాయదుర్గం ఓ స్వర్గధామమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధ్యక్షతన రాయదుర్గం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మంగళవారం 57 వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ మరియు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్తలనుద్దేశించి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ... అత్యంత వెనుకపడ్డ రాయదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చటానికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వచ్చే వారికి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. వారిపై ఎలాంటి రాజకీయ వత్తిళ్ళు ఉండవని

మిగతా 2లో...

## శింగనమల సమన్వయకర్తగా సాకే శైలజానాథ్ నియామకం

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శింగనమల అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌ను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శింగనమల సమన్వయ కర్తగా ప్రస్తుతం వీరాంజినేయులు కొనసాగుతుండగా, ఆయన స్థానంలో మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌ను పార్టీ అధిష్టానం నియమించింది. గతంలో శింగనమల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా కొనసాగిన శైలజానాథ్‌కు నియోజకవర్గ వ్యాప్తంగా మంచి పట్టు ఉంది. ఈ నేపథ్యంలో సాకే శైలజానాథ్ సమన్వయ కర్తగా నియమించడంతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని భావించిన అధిష్టానం ఆయనకు నియోజకవర్గ బాధ్యతలను అప్పగించారు.






















## బాల్య వివాహం పై అవగాహన కార్యక్రమం

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 29 ప్రభాతవార్త



బాల్య వివాహంపై అవగాహన కార్యక్రమం దృశ్యం

బ్రహ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని పిల్లలపల్లి గ్రామంలో ఈ రోజు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్ గారి ఆధ్వర్యంలో కిషోర బాలికలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సామాజిక దురాచారం అని బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపు నిచ్చారు. బాలబాలికలకు బాల్యవివాహం వలన జరిగే అనర్థాలు బాల్య వివాహ నిరోధక అధికారులు వారి విధులు బాల్య వివాహ నిరోధక చట్టం మరియు పీసీపీఎన్ డీటి యాక్ట్ గురించి అవగాహన కల్పించి మరియు బాల్య వివాహ ముక్త్ భారత్ పై ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమానికి విచ్చేసిన హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి గారు మాట్లాడుతూ యువత మంచి మార్గంలో వెళ్లడం వలన దేశ భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా ఉంటుందని బాలబాలికలు ఎలాంటి విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమాన అవకాశాలు అందిపుచ్చుకునేలా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు, బాలికల ఋతుస్రావ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఆ సమయంలో పాటించవలసిన శుభ్రత గురించి మరియు బాల్య వివాహాల వలన చిన్న వయసులో గర్భం దాల్చడం వలన తల్లికి బిడ్డకు ప్రమాదం జరగడమే కాకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది కనుక బాల్య వివాహాలు చేసుకోకూడదు అని తెలిపారు. మీ ప్రాంతంలో ఎవరైనా బాల్య వివాహాలు జరిపిస్తున్నా , ప్రోత్సహిస్తున్నా 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేసిన వెంటనే అధికారులు వచ్చి పరిస్థితి చక్కదిద్దుతారని తెలిపారు. అదే విధంగా ఎండాకాలం కాబట్టి వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి కూడా వివరించారు. కార్యక్రమంలో ఎఎన్ ఎమ్ నల్లక్క, ఆశా కార్యకర్తలు తిమ్మక్క , మల్లక్క, అనసూయ, ఆదిలక్ష్మి మరియు అంగన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ,పీఎంపి, వైద్యులు తస్మాత్ జాగ్రత్త!!

### అనుమతులులేని ప్రయివేట్ క్లినిక్‌లు ల్యాబులు సీజ్ చేస్తాం హద్దుమీరితే చర్యలు తప్పవని సూటిగా హెచ్చరించిన తహసిల్దార్

శెట్టూరు, ఏప్రిల్29. ప్రభాతవార్త

మండలంలో అర్హత కలిగిన డాక్టర్ల కంటే ఆర్ఎంపీ,పీఎంపి, డాక్టర్లే ఎక్కువగా ఉన్నారు. వారి సంపాదన కూడా దాదాపుగా చెప్పుకొనే దానికన్నా ఎక్కువే సంపాదిస్తూగ్రామీణ ప్రాంతాల్లో ప్రజల రక్తాన్ని పీలుస్తున్నారనే ఆరోపణలు మండల పరిధిలో ఉన్న ప్రజల్లో చర్చలు వినిపిస్తున్నాయని వైద్యాధికారి డాక్టర్ తరుణసాయి అన్నారు. అలాగే మంగళవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రయివేటు డాక్టర్లుకుడాక్టర్ తరుణసాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహసిల్దార్ ఈశ్వరయ్య శెట్టి ఎంపీడీఓ రఘురామరావ్ లు హాజరైయ్యారు. ఈసందర్భంగా మండల పరిధిలో సుమారుగా39మంది ఆర్ఎంపీ,పీఎంపి,డాక్టర్ లు ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్ లు ఉండగా కేవలంఏడు మంది మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. మిగిలిన ప్రయివేటు డాక్టర్లు గైర్హాజరవ్వటంతోఅధికారులు అసహనం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ... ప్రయివేటు డాక్టర్లు రోగులకు వైద్యం చేయటం వల్ల జరిగే అనర్థాలకు గ్రామీణ ప్రాంతాల ప్రజలుభలైపోతున్నారని వచ్చిరాని వైద్యంతో ప్రాణాలతో చెలగాటం అడుకోవద్దని తహసిల్దార్ ఈశ్వరయ్య శెట్టి హెచ్చరించారు. అయితే అబార్షన్లను కూడా ఆర్ఎంపీ,పీఎంపి, డాక్టర్లు చాలావరకు ప్రోత్సహిస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తప్పవని రోగులు త్వరగా కోవాలని మోతాదుకు మించి మందులను ఇస్తూ చికిత్స పద్ధతులకు విరుద్ధంగా అధికమైన (ఓవర్ డోస్)వైద్యం చేస్తున్నారని విచ్చల విడిగా యాంటీబయటిక్స్ తోపాటు ఏకంగా స్టెరైడ్స్ ఇస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ప్రయివేటు డాక్టర్లు పైవైద్యాధికారి మండిపడ్డారు.ఇటీవల కాలంలో మూత్రపిండాలు ఊపిరితిత్తులుసమస్య వ్యాధిగ్రస్థులుఅధికమోతున్నట్లు మా దృష్టికి వస్తున్నాయని దీనంతటికి కారణం మీరు గ్రామాల్లో చేస్తున్న వైద్యమేనని దురదృష్ట వశాత్తు వైద్యం వికటిస్తే ప్రాణాలు కోల్పోతారని అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామన్నారు.మందులు ఇచ్చే ప్రతి ప్రయివేటు డాక్టట్ రిసిప్ట్ కచ్చితంగా ఇవ్వాలనివైద్యాధికారి సూచించారు. ప్రతి క్లినిక్‌ను తనిఖీ చేసిఅనుమతులు లేనివారి క్లినిక్లుల్యాబులనుసీజ్ చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సిహెచ్ఓ లు సరోజ, శోభలత, సూపర్వైజర్ లీలావతి లు పాల్గొన్నారు..

## కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో ప్రత్యేకమైన చోటు

ఏప్రిల్. 29.శెట్టూరు. ప్రభాతవార్త.



బంగారు శ్రీనివాసులు రెడ్డి ఫైల్ ఫోటో

శెట్టూరు మండలం కంబాలపల్లి నివాసి అయిన శ్రీనివాసరెడ్డిని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ వైస్ ప్రెసిడెంట్ గా నియామక పత్రాన్ని నేడు అందుకున్నారు ఈ సందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి. తనకు జిల్లా పంచాయతీరాజ్ వైస్ ప్రెసిడెంట్గా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డికి మరియు అలాగే కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్యకు. సెట్టూరు మండల జడ్పిటిసి కే మంజునాథ్. తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని నాకు అప్పజెప్పినందుకు. ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ కోసం మరింత కష్టపడి పని చేస్తానని ప్రభాతవార్తతో వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.

## కదిరి, గోరంట్ల రోడ్డులో రోడ్డు ప్రమాదం

### ఇద్దరికీ తీవ్ర గాయాలు





గాయపడ్డ డీలర్ చంద్రశేఖర్,తీవ్రంగా గాయపడ్డ వాచ్ మెన్ అంజినప్ప.

గోరంట్ల ఏప్రిల్ 29 ప్రభాతవార్త

గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని కసిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో వానవోలు పంచాయతీ చెట్లకుంటపల్లి స్టోర్ డీలర్ చంద్రశేఖర్ తన ద్విచక్ర వాహనంలో వస్తూ ప్రమాదానికి లోనయ్యారు. అలాగే అదే సమయంలో అదే ప్రాంతంలో పట్టణ చివర ఉన్న ఎస్ ఎ పి ఎస్ జూనియర్ కాలేజీలో వాచ్మెన్ గా పనిచేస్తున్న అంజనప్ప సైతం ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ ఇద్దరు గోరంట్ల ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు పొంది అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం తరలించారు.

## వివాదాస్పద స్థలంలో ప్రభుత్వ మినరల్ ప్లాంట్



రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కార్యదర్శి డాక్టర్ సురేంద్ర

హిందూపురం ఏప్రిల్ 29 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని మోతుకుపల్లి గ్రామంలో కొద్దిరోజులుగా వివాదాస్పదంగా మారి గొడవలకు దారితీసిన స్థలంలో ప్రభుత్వ మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎమ్మెల్యే కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే పిఎ బాలాజీ, కమిషనర్ శ్రీనివాసులు, కౌన్సిలర్ రాఘవేంద్ర తదితరులు మంగళవారం ఉదయం మోతుకపల్లికి వెళ్లి స్థలాన్ని పరిశీలించారు. ఇక్కడ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేద్దామన్న ప్రతిపాదనకు టిడిపి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్ ఒకే చెప్పడంతో వివాదం పరిష్కారం అయింది.

## వైభవంగా శ్రీ పరుశురామ జయంతి

హిందూపురం ఏప్రిల్ 29 ప్రభాతవార్త



శ్రీ మహావిష్ణువు దశావతారాల్లో ఒకటైన మహర్షి జమదగ్ని, శ్రీ రేణుక యల్లమ్మ పుత్రుడు శ్రీ పరశురాముడు జయంతిని మంగళవారం పట్టణంలోని బెంగళూరు రోడ్ లో ఉన్న రేణుక యల్లమ్మ ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సతీష్ స్వామి వారికి విశేషాభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీ బసవ జయంతి 12వ శతాబ్దంలోనే సంస్కరణలు తీసుకొచ్చిన మహా పురుషుడు శ్రీ బసవేశ్వర జయంతి బుధవారం పట్టణంలో నిర్వహించినట్లు శ్రీ వీర శివ సంఘం ఒక ప్రకటనలో తెలిపింది.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

హిందూపురం టౌన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త



మృతి చెందిన రాజు

హిందూపురం రూరల్‌మండలం తూముకుంట ఎస్సీకాలనీకిచెందిన రాజు35 మంగళ వారం ఇంటి మీద ఉన్న సిమెంటు పిల్లర్ కు లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాజు కూలిగా పనిచేసేవాడని తగుడకు బానిసై ఇంటిలో నిత్యం గొడవపడేవాడని ఈ క్రమంలోనే సోమవారం రాత్రి ఇంట్లో గొడవపడి మిద్దె మీదకు వెళ్లి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

## ఆలయానికి గ్రానైట్ వితరణ

హిందూపురం టౌన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త



గ్రానైట్ అందజేస్తున్న దృశ్యం

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఎస్ సడ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి 25 చదరాల గ్రానైట్ను మంగళవారం 13వ వార్డు ఇంచార్జ్ శబరీష్ రెడ్డి అందజేశారు. సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివారెడ్డి, కృష్ణారెడ్డి, గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాల లేక వ్యక్తి ఆత్మహత్య

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 29 ప్రభాతవార్త



మృతి చెందిన ఎల్లప్ప

మండల పరిధిలోని గుండిగానపల్లి గ్రామము నందు హరిజన ఆటో యల్లప్ప 40.తండ్రి తిమ్మప్ప ఇతను ఆటో తోలుకుంటూ జీవనం సాగించేవాడు కుటుంబ కార్చుకుంగాను అప్పు చేసి తీర్చలేనిస్థితిలో తన స్వంత ఇంటి యందు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు మృతునికి భార్య ముగ్గురు కుమారులు ఒక్కకూతురు కలరు. బ్రహ్మసముద్రం పోలీసులు కేసునమోదు చేసి పిఎం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## తప్పుడు కథనాలపై చట్టపరమైన చర్యలు : టీడీపీ నాయకులు

హిందూపురం టౌన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త

హిందూపురంలో తెలుగుదేశం పార్టీ కంచుకోటను దెబ్బతీసేందుకు చేతకాక తప్పుడు కథనాలు ప్రచురిస్తూ బ్లూ మీడియా తన దుర్బుద్ధిని చాటుతోందని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థరెడ్డి, సీనియర్ నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఏలపై అవాస్తవాలను ప్రచురిస్తూ పత్రికా రంగానికి చెడ్డ పేరు తెస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, పిఏ బాలాజీ తో ఇటీవలే వచ్చిన వీరయ్య పై కూడా బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రమాలకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారన్న విషయం స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. గత వైసిపి పాలనలో భారీగా చేసిన అక్రమాలను, వసూలు చేసిన డబ్బులను ఇప్పుడు టిడిపి హయాంలో చేసినట్టు చూపడం గురువింద గింజను తలపిస్తోందని ఎద్దేవా చేశారు. బ్లూ మీడియా బండారం గురించి టిడిపి కార్యకర్తలు, ప్రజలందరికీ తెలిసిందేనని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాల్సింది పోయి ఇలా ఏకపక్షంగా దుర్మార్గపు రీతిలో ప్రచారం చేయడం సరికాదని ఇకనైనా మంచి బుద్ధి తెచ్చుకోవాలని హితవు చెప్పారు. మీ కథనాలకు ఒక్క ఆధారమైన ఉంటే చూపించాలని వారు సవాల్ చేశారు. ఆధారాలు లేకుండా ప్రచురితం చేయడంపై చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రంగారెడ్డి, నంబూరి సతీష్, హెచ్ఎన్ రాము, భాస్కర్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్, ఈర్షద్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంకే మంజునాథ్‌మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా అంకె మంజునాథ్

కనగానపల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన అంకె మంజునాథ్ ను రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. మంజునాథ్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జనసేన జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఉరవకొండలో అధికమైన వీధి కుక్కలు, కోతుల బెడద..!

### -దాడులు చేస్తుండటంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఉరవకొండ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణంలో వీధి కుక్కలు, కోతుల బెడద ఇటీవలి కాలంలో అధికమైంది. ఏ వీధిలో చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా తిరగాడుతూ, రోడ్ల మధ్యలో పడుకొంటూ దారివెంట వెళ్లే వారిపై దాడులు చేస్తున్నాయి. పాదచారులు మొదలు ద్విచక్రవాహనదారుల వరకు సమీపం నుండివెళ్లే ప్రతిఒక్కరిని చూసి మొరుగుతూ భయభ్రాంతులకు గురిచేయడం వారు ఏవైనా వస్తువులు తీసుకెళుతుంటే వాటిని లాక్కొని చిందరవందరచేసి పనికిరాకుండా చేయడం, తినడం నిత్యం చోటు చేసుకునే సంఘటనలుగా చెప్పాలి. వేసవి సెలువులు కావడంతో అడుకుందామనుకుంటే కుక్కలకు భయపడి పిల్లలు బయటకు రావాలంటేనే జంకే పరిస్థితులు నెలకొంటుండగా రాత్రిళ్ల పరిస్థితి మరింత ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. రోడ్డుప్రక్కన పడుకొనివున్న కుక్కలు ఒక్కసారిగా దాడి చేస్తుండటంతో అత్యవసర పనుల నిమిత్తం బయటకు వెళ్లివచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక కోతుల విషయానికొస్తే జన సంచారం అధికంగా ఉండేచోట, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంతంలో గుంపులు గుంపులుగా రావడం ద్విచక్రవాహనాల బ్యాగుల్లోని వస్తువులను లాగిపడేసి పనికిరాకుండా చేయడం, ఎత్తుకెళ్లడం, సీట్లు, బ్యాగులను చించేయడం నిత్య కృత్యమైంది. ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే అమాంతం దాడిచేసి గాయపర్చడం జరుగుతోంది. అంతే కాకుండా గాలి కోసం ఇంటి తలుపులు తెరిచి ఉంచితేచాలు నిర్భయంగా లోపలికి దూరి చేతికందిన తినుబండారాలు, వస్తువులను ఎత్తుకెళుతున్నాయి. వీధి కుక్కలు, కోతులను నియంత్రించడానికి గ్రామ పంచాయతీ వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. వాటికి ఎలాంటి హానీ తలపెట్టకుండా ఆహారం, నీరు సంవృద్ధిగా లభించే ప్రదేశాలకు తరలించాలని కోరుతున్నారు.



గుంపుగా కూర్చొన్న కోతుల దృశ్యం

## సత్యసాయి జిల్లా సిహెచ్‌ఓల నిరవధికసమ్మె రెండవ రోజు

### జీతాభత్యాల సమస్యల పరిష్కారానికి డిమాండ్



మోకాలిపై కూర్చుని శాంతియుత నిరసన నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

శ్రీ సత్యసాయి జిల్లా వైద్యం ఏప్రిల్ 29 ప్రభాతవార్త:

వైద్య ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ మిషన్ కింద పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు జీతభత్యాల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మె మంగళవారం రెండవ రోజు కొనసాగింది. సత్యసాయి జిల్లా డీఎం అండ్ హెచ్ఓ కార్యాలయం ఎదుట సిహెచ్ఓలు మోకాలుపై కూర్చుని శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు.గత రెండు సంవత్సరాలుగా జీతాభత్యాల్లో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని సి హెచ్ ఓ లు వాపోయారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కోరుతూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రధానంగా ఆరు సంవత్సరాలు పూర్తయిన సిహెచ్ఓ లను క్రమబద్ధీకరించాలని.ఎన్ హెచ్ఎంలోని ఇతర ఉద్యోగుల మాదిరిగా 23 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని. ప్రతి నెల జీతంతో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలని. ప్రతి సంవత్సరం 5 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలకు పరిష్కారం చూపేలా ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్లు నెరవేర్చే వరకు తమ నిరసనలు శాంతియుతంగా కొనసాగుతాయని సి హెచ్ ఓ లు స్పష్టం చేశారు.

## రెండవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు



దీక్షలో పాల్గొన్న ఆర్టీసీ ఉద్యోగులు

పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవరోజు మంగళవారం డిపోముందు నేషనల్‌మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కొనసాగాయి. ఈ రిలే నిరాహార దీక్షలు డిపో సెక్రెటరీ గంగుల ఆధ్వర్యంలో కొనసాగాయి. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలియజేయడానికి విచ్చేసిన కడప జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి మరియు సత్యసాయిజిల్లా రీజనల్‌అధ్యక్షుడు శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ, 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయాలని, అక్రమ సస్పెన్షన్లు రిమూవల్స్ ఆపాలన్నారు. ఈ హెచ్ ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని అమలు చేయాలని, నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ ను వెంటనే పునరుద్ధరించాలన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం జీవో ప్రకారం చైల్డ్ కేర్ లీవులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. గ్యారేజ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో ముఖ్య సలహాదారుడు పివి రాముడు,డిపో జాయింట్ సెక్రెటరీ షరీఫ్, శ్రీరాములు, డిపో ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రేమకుమారి, రాజేశ్వరి, ఉపాధ్యక్షుడు రవితేజ, గయాజ్ భాషా, డిపో ప్రెసిడెంట్ శివశంకర్, ఈశ్వరప్ప, ప్రశాంతి, కళావతి, రియాజ్ ఖాన్, శివారెడ్డి మహేంద్ర, నాగరాజు, ఆదినారాయణ,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## తాడపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డి మధ్య పొలిటికల్ వార్

**మొదటిపేజి తరువాయి...** ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం నియోజకవర్గంలోని యాడికి మండలంలో పర్యటించారు. నగరూరు గ్రామంలో వైసీపీ నాయకుడు బ్రహ్మానందరెడ్డి ఇంటిలో కొద్దిసేపు గడిపారు. అక్కడ నుంచి వైసిపి నాయకుడు ఏర్పాటు చేసే విందుకు ఆ గ్రామస్తులు ఆహ్వానం మేరకు కండ్ల గూడూరు గ్రామానికి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెళ్తుండగా దారి మధ్యలో తూట్రాళ్లపల్లి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. కండ్ల గూడూరుకు వెళ్ళవద్దు అని పోలీస్ అధికారులు హుకుం జారీ చేశారు. దీంతో ఆయన నిరసన వ్యక్తం చేస్తూ అక్కడే ఉన్న వంతెన మీద సుమారు ఎక్కువసేపు వైసిపి కార్యకర్తలతో కలిపి బైఠాయించారు. ఎండవిడిమి మండుతున్నప్పటికీ ఏమాత్రం లెక్కచేయకుండా అక్కడే కూర్చుండిపోయారు. పరిస్థితి విషమిస్తుందని భావించిన పోలీసులు ఆయనను వాహనంలోకి ఎక్కించి ఎల్లనూరు మండలం తిమ్మంపల్లికి తరలించేందుకు ఏర్పాటు చేశారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కార్యకర్తల కోసం కచ్చితంగా గ్రామాలకు వెళ్లి వారి సంక్షేమం విషయంలో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించినప్పటికీ కార్యకర్తల కోసం కచ్చితంగా వెళ్తానని ఆయన పేర్కొన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలుగా ఎవరు ఎక్కడైనా కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు గట్టిగా పని చేస్తామని తెలిపారు. ఇలా ఉండగా ప్రముఖ స్వచ్ఛత సంస్థ ఆర్డిటికి నిలబడేందుకు తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మంగళవారం తన వర్గీయులతో కలిసి అనంతపురం వెళ్ళాడు. అనంతపురం నుంచి అట్లే తాడపత్రి కి వెళ్ళకుండా పెద్దవడుగూరు మండలానికి ఎందుకు వచ్చారు అన్నది చర్చనీయాంశంగా మారింది. పెద్ద గూడూరు మండలం కండ్ల గూడూరు గ్రామంకు పెద్దారెడ్డి రాకుండా పోలీసులతో అడ్డుకునేందుకే ఇది జేసీ వ్యూహామా అని అని కూడా వైసిపి వర్గాలు అనుమానిస్తున్నాయి.



పెద్దారెడ్డి కారును తిమ్మంపల్లి వైపు మళ్లిస్తున్న పోలీసులు

## నిరుపేద చిన్నారిపై మానవత్వం

హిందూపురం ఏప్రిల్ 29 ప్రభాతవార్త



చిన్నారికి వైద్యం చేయించిన చింటూ

చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న ఓ చిన్నారి ప్రమాదవశాత్తూ మూడు నెలల కిందట నిప్పులో పొరపాటుగా కాలు పెట్టడంతో కాలికి తీవ్ర గాయమైనా వైద్యం చేయించుకునేందుకు స్తోమత లేకపోవడంతో అలాగే జీవనం సాగిస్తోంది. మోడల్ కాలనీ పరిసరాల్లో మంగళవారం రోడ్ల పక్కన చెత్త ఏరుకుంటూ తిరుగుతున్న బాలికను గమనించిన టిడిపి నాయకులు యుగంధర్ మానవత్వంతో స్పందించారు.వెంటనే ఆబాలికను ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పరిసరాల్లో ఎవరైనా ఇలాంటి అభాగ్యులు, అనాధలు ఇలాంటి పరిస్థితుల్లో కనపడితే సమాచారం 8008091764 ఇవ్వాలని కోరారు.

## పరిశ్రమల ఏర్పాటుకు స్వర్గధామం రాయదుర్గం

**మొదటిపేజి తరువాయి...** సూచించారు. ఇక్కడ స్వేచ్ఛగా పరిశ్రమలు నడుపుకోవచ్చన్నారు. ప్రజలు కూడా శాంత స్వభావులని, భూమి అందుబాటు ధరల్లో లభిస్తుందన్నారు. ముఖ్యంగా ముడి ఖనిజం, నీటికి ఎలాంటి ధోకా లేదన్నారు. అవసరమైన కూలీలు కూడా అందుబాటులో ఉన్నారని, పరిశ్రమలకు అవసరమయ్యే సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం ఇక్కడి యువతకే ఆయా విభాగాల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విధాలా అనువైన వాతావరణం, వసతులు ఉన్నాయన్నారు. పారిశ్రామిక వేత్తలు రాకపోకలకు బళ్లారిలోని విమానాశ్రయం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పౌర విమానయాన శాఖామంత్రి సహకారంతో దీన్ని మరింత అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాంతంపై అభిమానంతో అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారన్నారు. నేమకల్లు పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ తో కలసి ఇక్కడ పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రత్యేక పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆయన సుముఖత వ్యక్తపరిచారన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కావాలి, ప్రజలకు విరివిగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించాలన్నదే తన కోరికన్నారు. బళ్లారిలో ఇదివరకే పరిశ్రమలు నిర్వహిస్తున్న వారి తదుపరి విస్తరణకు రాయదుర్గాన్ని ఎంపిక చేసుకోవచ్చన్నారు. ఆలాగే రెండో యూనిట్ పెట్టదలచినవారు, కొత్తగా పెట్టాలని భావించేవారు ఎవరైనా సరే ఈ ప్రాతాన్ని ఎంపిక చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ, రాయదుర్గం ప్రాంతం పరిశ్రమల ఏర్పాటుకు అణువుగా ఉంటుందని అందుకు అవసరమయ్యే భూమి లభ్యత, నీరు, తదితర మౌలిక వసతులన్నీ కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా సాంకేతిక అనుమతుల కోసం 64 దరఖాస్తులు అందాయని, అందులో 55 దరఖాస్తులకు అనుమతి ఇవ్వడం జరిగిందని, మిగిలిన 9 దరఖాస్తులను కూడా నిర్దేశిత సమయంలోపు అనుమతులు ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పీఎంఈజిపికి సంబంధించి పెండింగ్ వివరాలను తనకు అందించాలని, తాను పైస్థాయి అధికారులతో మాట్లాడడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎంఎస్ఎంఈ కింద 7 పరిశ్రమలకు రూ.40,10,852/ల ప్రోత్సాహకాలను అందించేందుకు ఆమోదం తెలిపారు. ఛాంపియన్ క్రంబ్ వర్క్స్ సంస్థ ఉత్పత్తిలో ఆరు నెలల అంతరాయం ఏర్పడిందని, తిరిగి ఉత్పత్తి ప్రారంభించేందుకు కమిటీ ఆమోదం తెలిపింది. అనంతరం రాయదుర్గం నియోజకవర్గ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా పరిశ్రమల ఏర్పాటుకు విచ్చేసేవారికి భూమి కేటాయింపుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నెల క్రితమే ల్యాండ్ బ్యాంకును ఏర్పాటు చేశామన్నారు. తద్వారా వారికి భూమిని ఆలస్యం లేకుండా వెంటనే అందించేందుకు వీలుంటుందన్నారు. పర్యావరణ అనుమతులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుంది కనుక వాటిని నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, అందులో ఏదైనా సమస్యలు ఎదురైతే వాటిని స్పష్టంగా లేఖ రూపంలో తనకు అందజేస్తే సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందన్నారు. ప్రోత్సాహక కమిటీలో పరిశ్రమలకు ప్రోత్సాహకాలను మాత్రమే జిల్లా కలెక్టర్ మంజూరు చేస్తారని, ఆ పరిశ్రమలకు సంబంధించిన సమస్యలన్నింటిని జిల్లా అధికారులు పరిష్కరిస్తారన్నారు. వారి వద్ద సమస్యలు పరిష్కారం కానప్పుడు నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు. అలాంటి సమస్యలు కూడా ఏవైనా ఉంటే తనను వ్యక్తిగతంగా కలిసి తెలియజేయవచ్చన్నారు. అధికారులు వివిధ అనుమతులు ఇచ్చేటప్పుడు ఏమేమి విధానాలను చేపట్టాలో అందుకు సంబంధించి శిక్షణను అనంత అభ్యాసంలో ఇచ్చే ఏర్పాట్లు చేయాలని జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారిని, పొల్యూషన్ బోర్డు అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు .ఈ సందర్భంగా 15 రకాల స్టీల్ పరిశ్రమలకు చెందిన యజమానులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నూతన పారిశ్రామిక విధానంలో పారిశ్రామికవేత్తలకు అందించే పలు రకాల ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వివరించారు. అనంతరం పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, ఆ సమావేశాన్ని రాయదుర్గంలో కూడా నిర్వహించాలని కోరడం జరిగిందని, ఆమేరకు ఈరోజు ఇక్కడ సమావేశ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నూతన పారిశ్రామిక విధానం పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తోందన్నారు. ఈ క్రమంలోనే పారిశ్రామిక, ఫుడ్ ప్రాసెస్ తదితర పాలసీలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. పారిశ్రామికవేత్తల సమస్యలను నేరుగా జిల్లా కలెక్టర్ ని కలిసి తెలియజేయవచ్చని పారిశ్రామికవేత్తలకు తెలపడం జరిగిందన్నారు. పరిశ్రమల శాఖ మాత్యులు జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్నందున మరిన్ని పరిశ్రమలు జిల్లాకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు,చేనేత జౌళి శాఖసహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుహానా సోనీ,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస యాదవ్, ఎల్డిఎం నరేష్ రెడ్డి ,వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ ,మైన్స్ డిడి వెంకటేశ్వర్లు ,ఏపీ ఎస్ ఎఫ్ సి మేనేజర్ మహేష్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి ముని ప్రసాద్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ శేషాద్రి, సోషల్ వెల్ఫేర్ జేడి రాధిక,డిపిఓ నాగరాజు నాయుడు, మార్కెటింగ్ శాఖ డిడి సత్యనారాయణ చౌదరి, ఫ్యాప్సీ అధ్యక్షులు శేషాంజనేయులు, ఫ్యాప్సియా అధ్యక్షులు నాగరాజు, డిక్కీ అధ్యక్షులు చిన్న వెంకటేశ్వర్లు ,వివిధ పరిశ్రమలకు చెందిన యజమానులు శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, సుభాన్ ,రామచంద్ర, శివమూర్తి ,అహుడ అధికారులు, రాయదుర్గం తాసిల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

03ATP29_03ATP29.qxd 29-04-2025 PM 11:13 Page 1



# భూసారమును పెంచి దిగుబడిని అధిక దిగుబడిని సాధిద్దాం



రైతులకు పరీక్ష విశ్లేషణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

భూసారం పెరిగి దిగుబడి సాధించేందుకు కృషి చేద్దాం భూమిలోని పోషకాలను గుర్తించి సరిపడా ఎరువులను వినియోగించేలా తనకు అవగాహన కల్పించి సాగు ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు భూసార పరీక్షల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డిఅన్నారు. మంగళవారం అనంతపురం రూరల్ రాచనాపల్లి గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి శశికళ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భూసార పరీక్షల ద్వారా భూమిలోని పోషకాలను గుర్తించి సరిపడా ఎరువులను వినియోగించాలన్నారు. సాగు ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు వేసవిలో మట్టి నమూనాలను సేకరించి వాటి ఫలితాలను ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు పరీక్ష విశ్లేషణ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు ఇప్పటికే జిల్లాలోనే రైతు సేవా కేంద్రాల పరిధిలో మట్టి నమూనాలను సేకరించే ప్రక్రియ మొదలుపెట్టడం జరిగిందన్నారు మట్టి నమూనాలు గట్ల వెంట ఎరువులు చల్లిన ప్రదేశాల్లో తీయరాదు పొలంలో 4 నుంచి 8 చోట్ల మట్టిని తీయాలన్నారు 15 సెంటీమీటర్లు గుంత తీయాలి పైనుండి కిందకు ఒకే మందంతో సేకరించాలన్నారు భూమిలో నత్రజని భాస్వరం పొటాషియం ఎంత ఉందనేది పరీక్షిస్తారు వాటిని బట్టి ఎరువులను వాడాలన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి రోషన్ జమీన్, సీఈవో ఆర్ శ్రీనివాసులు ఏ ఈ ఓ మురళీకృష్ణ విహెచ్‌ఎ శివశంకర్ రాచనాపల్లి రైతులు పాల్గొన్నారు.

# రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా బుల్లెట్ రఫీ

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**



బుల్లెట్ రఫీ

రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్‌కు చెందిన టి ఎన్ ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు బుల్లెట్ రఫీని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత నియమించారు. ఈ సందర్భంగా బుల్లెట్ రఫీ మాట్లాడుతూ నేను పార్టీకి చేసిన సేవలను పార్టీ అధినేత, ఎమ్మెల్యే పరిటాల సునీత, యువ నాయకులు పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థాలు గుర్తించి నా మీద నమ్మకంతో రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఎంపిక చేయడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలోని రైతులు అందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. నా ఎంపికకు కృషిచేసిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు, యువ నాయకులు పరిటాల శ్రీరామ్ కు, పరిటాల సిద్ధార్థ కు, మండల సీనియర్ నాయకులకు, గ్రామ నాయకులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# వివాహానికి ఆర్థిక సాయం

**- వైఎస్ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకట రమణ**




వివాహానికి ఆర్థిక సాయం అందిస్తున్న దాసరి వెంకట రమణ

**శింగనమల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన కళావతి కుమారుడు అంజి వివాహం సందర్భంగా మంగళవారం నాగలగుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకటరమణ గురుగుంట్ల గ్రామానికి వెళ్లి వరుడి కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల వివాహానికి తనవంతుగా ఆర్థిక సాయం అందించడం, ఆ భగవంతుడు తనకిచ్చిన వరమని భవిష్యత్తులో కూడా పేదల కుటుంబాలకు వైద్య, విద్య, ఆరోగ్య, వివాహాలకు అన్ని రకాలుగా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తిరుపాల్, గుజ్జల రమేష్, అంజి, మల్లీ, రమణ, శ్రీనివాసులు, శివ, పవన్‌కుమార్, ఉపేంద్ర, పెన్నా ఓబులేసు, సతీష్, సూరి, లక్ష్మన్న, టి.ఓబులేసు, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

**లలిత కళ పరిషత్ వేదికగా**

# ప్రపంచ నృత్య దినోత్సవ వేడుకలు





శాస్త్రీయ నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

**అనంతపురం వైద్యం ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

ప్రపంచ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని లలిత కళాపరిషత్ వేదికగా శ్రీ విశ్వం నృత్య సంగీత అకాడమీ నాట్యాచార్యులు విశ్వనాథరావు



అధ్వర్యంలో వారి శిష్య బృందం నిర్వహించిన నృత్యోత్సవ వేడుకలు ఆహుతుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు నగర డిప్యూటీ మేయర్ విజయభాస్కర రెడ్డి, లలిత కళాపరిషత్ అధ్యక్ష,కార్యదర్శులు గురు ప్రసాద్,పద్మజా, ప్రముఖ నాట్యాచార్యులు పట్నం శివప్రసాద్ ,అబ్బా టీవీ డాక్టర్ హరిప్రసాద్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 40 విద్యార్థులు అన్నమాచార్య కీర్తన, స్వాతి కిరణాలు, పురందరదాసు కీర్తన ,త్యాగరాజు కీర్తనలు, ముత్తుస్వామి దీక్షితుల కీర్తనలు కూచిపూడి సాంప్రదాయ శబ్దాలు, థిల్లానా వంటి నృత్య ప్రదర్శనలు చేశారు.



**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసిన**

# సేవ్ ఆర్డీటీ కమిటీ సభ్యులు

- ఎఫ్.సిఆర్‌ఏ రెన్యువల్ గురించి చర్చించిన నాయకులు
- సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని కోరిన నాయకులు
- నా వంతు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు వివరిస్తున్న సేవ్ ఆర్డీటీ కమిటీ సభ్యులు

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

సేవ్ ఆర్డీటీ కమిటీ సభ్యులు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ని కలిశారు. మంగళవారం ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఉన్న ఎమ్మెల్యేని కలిసి ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కాకపోవడం కారణంగా జరుగుతున్న నష్టాన్ని వారు వివరించారు. సేవ్ ఆర్డీటీ కన్వీనర్ షకీల్ షఫీతో పాటు వైసీపీ, సీపీఎం ఇతర పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కలిసి ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల గురించి చర్చించారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో సేవ్ ఆర్డీటీ పేరుతో ఒక జాయింట్ యాక్షన్ కమిటీ వేశామని షకీల్ షఫీ, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంభూపాల్ వివరించారు. ఆర్డీటీ సంస్థకు నిధులు ఆగిపోతే ఈ ప్రభావం కొన్ని వేల మంది పేద ప్రజలపై ఉంటుందని అందుకే ఎన్డీఏ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి సానుకూలంగా స్పందించారు. జిల్లాలో ఎమ్మెల్యేలంతా ఈ విషయం మీద మాట్లాడుతున్నామని రేపు ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి పరిస్థితిని తెలియజేస్తామన్నారు. మే2న ప్రధాని మోదీ అమరావతికి వస్తున్నారని ఈ సమయంలో ముఖ్యమంత్రి ద్వారా ఆర్డీటీ గురించి చెబుతామన్నారు. ఒకవేళ ప్రధాని పర్యటనలో అది కుదరకపోతే ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ద్వారా కేంద్రం దృష్టికి అంశాన్ని తీసుకెళ్తామన్నారు. ఆర్డీటీ కోసం నా వంతు ప్రయత్నం కచ్చితంగా ఉంటుందని ఇందుకోసం ఢిల్లీ వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కొగటం విజయ్ భాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, కాంగ్రెస్ నేత దాదా గాంధీ, కార్పొరేటర్ గౌస్ బెగ్, డిస్కవరీ అనిల్ కుమార్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, జిల్లా టిడిపి అధికార సరిపూటి రమణ, తెలుగుయువత ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెఎం భాషా, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, టీడీపీ నాయకులు ఇసాక్, సిరిశాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా నియమితులైన బోయ రామాంజినమ్మ అభినందనలు

**రాప్తాడు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

రాప్తాడు మండలంలో తెలుగుదేశం పార్టీ కోసం ప్రతిపక్షాలపై తనదైన శైలిలో ప్రతిఘటిస్తూ పార్టీ కోసం పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టించుకుని అనేక విధాలుగా ఇబ్బందులు పడిన తెలుగుదేశం పార్టీ, పరిటాల కుటుంబం కోసం నిరంతరం కృషి చేసిన మహిళా నాయకురాలు రామానుజనమ్మ వీరు చేసిన కృషిని గుర్తించి రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ, ధర్మవరపు మురళి మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా నియమించినందుకు రాప్తాడు తెలుగుదేశం పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలుపుతున్న బోయ రామాంజినమ్మ

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన చెక్కులను మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ రూ.21,71,370 చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఆ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుంటారని ఆమె పేర్కొన్నారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి సహాయ చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, శింగనమల ఆయకట్టు సంఘం అధ్యక్షులు బోయ సత్యనారాయణ,మట్లగొంది అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**- మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్**



**శింగనమల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ఉన్న రైతులందరూ ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ప్రతి రైతు 11 అంకెల రిజిస్ట్రేషన్ నెంబర్ కోసం మీ వివరాలు మీ రైతు సేవాకేంద్రాల్లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 7,820 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఇంకా 3,262 మంది నమోదు చేయించుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లబ్ది పొందడానికి ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరి, ముఖ్యంగా పిఎం కిసాన్ జమా కావాలంటే ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. జాయింట్ ఎల్పి నెంబర్లు కూడా ప్రస్తుతం రిజిస్ట్రేషన్ అవుతునాయని, కావున జాయింట్ ఎల్పి ఉన్న రైతులు కూడా వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి రిజిస్టర్ చేయించుకోవాలని ఆయన తెలిపారు.

# సెక్టర్ మీటింగ్లో పాల్గొన్న టిడిపివో భారతి

**నార్పల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

నార్పల మండలం బొందలవాడ గ్రామం లో అంగన్వాడి స్కూల్ పరిధిలో సెక్టార్ మీటింగ్ మంగళవారం నిర్వహించారు. ఈ మీటింగ్ కి సిడిపిఓ భారతి హాజరయ్యారు. మే 2వ తేదీ ప్రారంభమయ్యే కిషోరి వికాసం గురించి అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అలాగే ఐదు సంవత్సరాలు పైబడిన పిల్లలకు ఎలిమెంటరీ స్కూల్ కి ఎలిజిబుల్ అయిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మధు శాలిని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

**- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విదేశీ పర్యటన**

**శింగనమల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**



ఆలూరు సాంబశివారెడ్డి

వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి ఆ పార్టీ ఎన్ఆర్ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సింగపూర్ దేశాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ వైఎస్ఆర్‌సిపి గ్లోబల్ విస్తరణలో భాగంగా, ప్రవాసాంధ్రుల మద్దతును మరింత బలోపేతం చేయడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఏప్రిల్ 29 నుంచి మే 12 వరకు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సింగపూర్‌లలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో పార్టీ మద్దతు దారులతో మే 2వ తేది సిడ్నీ, మే 3వ తేది మెల్‌బోర్న్, మే 4వ తేది బ్రిస్‌బెయిన్, మే 9వ తేది అక్లాండ్, మే 10వ తేది సింగపూర్‌లలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఐ విభాగాన్ని దేశాల వారీగా నిర్మించడం, ప్రవాస భారతీయుల మద్దతు దారులను బలోపేతం చేయడం, 2029లో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడం ఈ పర్యటన ముఖ్య లక్ష్యం అన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దూరదృష్టిగల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ఆర్థిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని, ఆర్థిక పురోగతి,రాష్ట్ర జిడిపి వృద్ధి, దేశ సగటుకంటే ఎక్కువగా నమోదైంది. సంక్షేమంతోపాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యం, పరిశ్రమలు, పెట్టుబడులు, 13 లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించడంలో విజయవంతం, మెగా ఇండస్ట్రియల్ హబ్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులు,స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నగరాభివృద్ధి, గృహ నిర్మాణం, విద్యా, మానవ వనరుల అభివృద్ధి, నాడునేడు ద్వారా 60వేల పాఠశాలల ఆధునీకరణ, ఆరోగ్య రంగ అభివృద్ధి, 17 కొత్త మెడికల్ కాలేజీల స్థాపన, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య మౌలిక సదుపాయాల బలోపేతం, ఈజ్ ఆఫ్ డుయింగ్ బిజినెస్, ఎస్‌బిజి లక్ష్యాల్లో ఆంధ్రప్రదేశ్ టాప్ మూడు రాష్ట్రాల్లో ఒకటిగానిలిచిందన్నారు. ప్రవాసాంధ్రుల మద్దతుతో వైఎస్ఆర్‌సిపి సాధించిన అభివృద్ధి ప్రపంచానికి చాటి చెప్పి ప్రజల సంకల్పంతో 2029లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా తీసుకురావడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యమని ఆయన తెలిపారు.

# మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

**- వైసిపి జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఓబిరెడ్డి**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించే మేడే వేడుకలను జయప్రదం చేద్దామని వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి పిలుపునిచ్చారు. వైసిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ నగరాధ్యక్షులు ఖాజాలు విలేకర్ల సమావేశం నిర్వహజంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేరులోనే కార్మికను కలిగి ఉందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో కార్మికుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వైసిపి కార్యాలయంలో నిర్వహించే మేడే వేడుకలకు అన్ని వర్గాల కార్మికులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీనియర్ నాయకులు కొర్రపాడు హుస్సేన్‌పీరా, కార్పోరేటర్ సంపంగి రామాంజినేయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు రాష్ట్ర ఏపిటిఎఫ్ నాయకుల దృష్టికి




మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌నాయక్

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

విజయవాడలో జరిగిన ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అనంతపురం జిల్లాలోని విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను రాష్ట్ర ఫెడరేషన్ పక్షాన పరిష్కరించుటకు కృషి చేయవలెనని సమస్యలను ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు తెలియజేస్తూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. సిపిఎస్ ఉద్యోగులపై గత ప్రభుత్వం తాడేపల్లి పోలీస్ స్టేషన్ మంగళగిరి కోర్టు నందు నమోదు చేసిన కేసు ఎఫ్ఐఆర్ నంబర్ 45/2019 తేది 31.01.2019లో ముగ్గురు అనంతపురం జిల్లాలోని ఉపాధ్యాయులు ప్రతి నెల కోర్టు వాయిదాలకు హాజరవుతున్నారు. కావున ఈ కేసును కొట్టివేయించుటకు కృషి చేయవలెనని కోరారు. 20 లోపు విద్యార్థులు గల మైనర్ మీడియం ఫౌండేషన్ పాఠశాలల యందు గతంలో వలె ఎస్జీటీ తెలుగు, ఎస్జిటి ఉర్దూ రెండు పోస్టులు కేటాయించు విధంగా కృషి చేయగలరని కోరారు. వీటితోపాటు పలు డిమాండ్లను సభ దృష్టికి తీసుకొచ్చారు.

# కమ్యూనిటీ హెల్త్ అధికారుల సమస్యల సాధన కోసం నిరసన



ధర్నా నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

**అనంతపురం వైద్యం ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ అధికారుల సమస్యల సాధన కోసం నిరసనబాట చేపట్టారు బుధవారం డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయానికి ఎదురుగా చేపట్టిన నిరసన కార్యక్రమానికి సిహెచ్ ఓలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా జీతభత్యాల విషయంలో సమస్యలను ఉన్నతాధికారులు గాలికి వదిలేసారని,6 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న సిహెచ్‌ఓలను రెగ్యులర్ చేయాలని, ఇతర ఉద్యోగులతో సమానంగా 23 ఇంక్రిమెంట్, ప్రతినెల జీతంతో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ కుమార్, హరినాథ్ గౌరీ, దివ్య తదితరుల పాల్గొన్నారు.

# డీసీఎంఎస్ చైర్మన్ కు శుభాకాంక్షల వెల్లువ



డీసీఎంఎస్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలుపుతున్న జనసేన నాయకులు

**అనంతపురం వైద్యం ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

డీసీఎంఎస్ చైర్మన్ గా నియమితులైన సీనియర్ టిడిపి నాయకులు నెట్టం వెంకటేశులు కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కాయగూర లక్ష్మీపతి దివాకర్ వెన్నెల కృష్ణ లు అనంతపురం నగరంలో ఉన్న ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సుమారు 40 సంవత్సరాల గా తెలుగుదేశం పార్టీలో పనిచేసి పార్టీకి ,కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్న నెట్టెం వెంకటేశులు పదవి రావడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం డిసిఎంఎస్ మేనేజర్, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అంబేద్కర్ జీవిత చరిత్ర పై గోడపత్రిక విడుదల



అంబేద్కర్ జీవిత చరిత్ర పై గోడపత్రికను విడుదలచేస్తున్న అధికారులు

**బుక్కరాయసముద్రం ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర నాటకం పై గోడపత్రికను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుణ్యవతి,మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి సాల్మన్‌రాజ్,ఈఓఆర్డి సదాశివా,మండల సర్వేయర్ ప్రతాఫ్‌రెడ్డి,గ్రామ పంచాయితీ కార్యదర్శి పెద్దశ్రీనివాసులు, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప,రైతుసంఘం నాయకులు ఆర్‌కుళ్ళాయప్ప, సిఐటియు మండల కార్యదర్శి నాగేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ విశ్వ జ్ఞాని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక విప్లవ కెరటం బానిస సంకెళ్ల విముక్తి ప్రదాత జీవిత చరిత్రను ప్రజల ముందు ఉంచడానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మే నెల 4ఆదివారం సాయింత్రం 6గంటలకు పోలీసుస్టేషన్ పక్కన ఉన్న స్థలంలో అభ్యుదయ ఆర్ట్ అకాడమీ హైదరాబాద్ కళాకారులచే నాటక ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు దళిత,గిరిజన,బహుజన,మహిళ,మైనారిటీ అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంద్వారా హక్కులను కల్పించడమేకాకుండా అనేక రక్షణ చట్టాల కోసం తనజీవితకాలం కృషిచేశారు.

# చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రంను ప్రారంబించిన కూటమి నాయకులు

**బుక్కరాయసముద్రం ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు వాల్మీకి అంబికా లక్ష్మీనారాయణ ఆదేశాలమేరకు మంగళవారం చలివేంద్రం ఏర్పాటుచేశారు.మండల కేంద్రనికి వివిద పనుల పై ప్రభుత్వ కార్యాలయాల వద్దకు ప్రజలు రావడం జరుగుతుంది తాగునీటికొరకు ఇబ్బందులు పడకూడదనే చలివేంద్రంను ఏర్పాటు చేశామని ఎస్ఎస్వి ఎర్రిస్వామి, జనసేన నియోజకవర్గం నాయకులు సాకే మునీంద్ర,జనసేన బుక్కరాయ సముద్రం మండల అధ్యక్షులు ఎర్రిస్వామి,గొట్లూరు సురేష్, రామాంజినేయులు,మునిరాజు,అశోక్,కామేష్,బాలు,ఓబిలేసు,లింగమూర్తి, జగ్గుతో పాటు టిడిపి,జనసేన నాయకులు కార్యకర్తలు తెలిపారు.

# అంజినప్పకి అవార్డు రావడం హర్షించ దగ్గ విషయం



ఎంపీడీవో అంజనప్పకు శుభాకాంక్షలు తెలిపిన భాజపా జిల్లా నాయకులు జయరాములు

**నంబులపూలకుంట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

నంబులపూలుకుంట మండల ఇంచార్జ్ ఎంపిడిఓ, కదిరి డివిజన్ డిఎల్‌ఓపి దేశం గారి అంజినప్పకి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవార్డు అందుకున్న విషయం విధితమే. ఈ సందర్భంగా ఇటు మండలంలోని అటు కదిరి డివిజన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు ఎప్పటికప్పుడు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించిన విషయాన్ని గుర్తించి రాష్ట్రస్థాయి అవార్డును శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా అందుకున్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు కన్వీనర్ జయరాములుకి మండల కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలో అభివృద్ధి కార్యక్రమాల విషయాలను సామాన్య ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని అభివృద్ధి కార్యక్రమాలను మండల వ్యాప్తంగా ఎప్పటికప్పుడు చురుకుగా పనిచేసే అధికారి ఇక్కడ ఉండటం సంతోషదాయకం అన్నారు. అంతే కాకుండా మండలంలోని కొన్ని గ్రామాలలో నీటి సమస్య, వీధిలైట్లుకు, పశువుల నీటి తొట్లకు సంబంధించిన విషయాలు కొన్నింటిని వారి దృష్టికి తీసుకు వెళ్ళినప్పుడు వారు చొరవ తీసుకొని ఆ పనులను పూర్తి చేశారన్నారు. ఇలాగే మండలంలో ఉన్నటువంటి అధికారులందరూ కూడా సరిగా విధులు నిర్వహించి మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తూ మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.

# ఉదయమే 7 గంటలకే ఎన్టీఆర్ భరోసా పింఛన్

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

మే నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా పింఛన్ మే 1న ఉదయం 7:00 గంటలకు గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పింఛనుదారుని ఇంటి వద్దకే పింఛను పంపిణీ చేయనున్నట్లు, పింఛన్ దారులకు తమ ఇంటి వద్దే ఉండి పింఛన్ సొమ్మును పొందగలరని కలెక్టర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఎవరు కూడా పింఛన్ కొరకు సచివాలయాలకుగాని, ఏ ఇతర కార్యాలయాలకుగాని వెళ్లవలసిన అవసరం లేదన్నారు. రెండవ రోజు మే 2న ఎవరైతే మొదటి రోజు పింఛన్‌ను పొందలేదో వారు సచివాలయం దగ్గరకు వెళ్లి మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పింఛన్‌ను పొందవచ్చని సూచించారు.

04ATP13_04ATP13.qxd 29-04-2025 PM 11:04 Page 1



# ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన డీసీఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేష్

- వందల మందితో వెంకటాపురం వెళ్లిన నెట్టెం
- ఎమ్మెల్యే సునీకు కృతజ్ఞతలు, ఘనంగా సన్మానం
- ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పని చేయాలని సూచన

**రామగిరి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి (డీసీఎంఎస్) ఛైర్మన్‌గా నియమితులైన కనగానపల్లి మండలం టీడీపీ నాయకుడు నెట్టెం వెంకటేష్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. తనకు డీసీఎంఎస్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపేందుకు వందల మందితో కలిసి రామగిరి మండలం వెంకటాపురం వెళ్లారు. ముందుగా పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే సునీతను కలిసి ఘనంగా సత్కరించారు. సునీత నెట్టెం వెంకటేష్‌ని, బోయపాటి సుధాకర్‌ని సత్కరించారు. ఎమ్మెల్యే సునీత సహకారంతోనే తమకు ఈ పదవులు వచ్చాయని, ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు సునీతమ్మకు ఎప్పటికీ రుణపడి ఉంటామని నెట్టెం వెంకటేష్, సుధాకర్ అన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పని చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత సూచించారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా మెరుగైన సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పని చేయాలన్నారు.

# బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీకి వితితిది "ఎ గ్రేడ్" గుర్తింపు



అభినందిస్తున్న దృశ్యం



కళాశాల సిబ్బందితో చైర్మన్, ట్రెజరర్ పల్లె కిషోర్, పల్లె సింధూరరెడ్డి

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో ప్రముఖ ఫార్మసీ కళాశాల బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఇటీవల నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఎఎసి) ద్వారా నిర్వహించబడిన కళాశాల పరిశీలనా ప్రక్రియలో ఎ–గ్రేడ్ పొందడం విశేషంగా పరిగణించబడుతోంది. ఈ సందర్భంగా కళాశాలప్రిన్సిపాల్ డా.శ్రీధర్ మాట్లాడుతూ..ఈ గౌరవం కళాశాల ఫ్యాకల్టీ, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థుల, యాజమాన్య సహకారం, కృషికి నిదర్శనం అన్నారు. అత్యుత్తమ శిక్షణా ప్రమాణాలు, పరిశోధనలపై మక్కువ, శాస్త్రీయ అభ్యాసాన్ని ప్రోత్సహించే వాతావరణం వల్లే ఈ ఘనత సాధ్యమైంది అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ మాట్లాడుతూ.. ఇది బాలాజీ కళాశాల ఖ్యాతిని దేశవ్యాప్తంగా మరింత ప్రబలంగా నిలిపే ఘట్టం. మా లక్ష్యం విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే అని, ఈ ఘనతతో కళాశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల నైపుణ్యాలు, సమాజంపై ప్రభావం మరింతగా పెరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో మరిన్ని నూతన కోర్సులు, పరిశోధనలకు ప్రోత్సాహం అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాము అని తెలియజేశారు. కళాశాల ట్రెజరర్ పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ..ఇది మనందరి కృషికి గుర్తింపు, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం యాజమాన్యం అన్ని విధాలా సహకరిస్తుంది అని తెలిపారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని కళాశాల విద్యార్థులు, స్టాఫ్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలోని విద్యా రంగానికి ఇది ఒక గర్వకారణమైన ఘటనగా నిలిచిందన్నారు.

# మే 6న ఏపి ఈ సెట్

- ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించం - ఏపి ఈ సెట్ చైర్మన్, విసి సుదర్శన్‌రావు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

ఏపి ఈ సెట్ 2025ను మే 6న నిర్వహించనున్నట్లు ఏపి ఈ సెట్ చైర్మన్, జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ సమావేశ మందిరంలో మంగళవారం ఏపిఈసెట్ నిర్వహణపైచైర్మన్ సుదర్శన్ రావు, కన్వీనర్ దుర్గా ప్రసాద్, కో కన్వీనర్ బానుమూర్తి, రిజిస్ట్రార్ కృష్ణయ్య, విఆర్ఓ ఓంప్రకాష్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి ఈ సెట్–2025 కన్వీనర్ అయిన జెఎన్‌టియు విసి సుదర్శన్‌రావు విలేకర్లతో మాట్లాడుతూ.. ఏపి ఈ సెట్‌కి 35,187 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. అత్యధికంగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి 11,029 మంది అత్యల్పంగా బయోటెక్నాలజీకి ఒక్కరు, దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. మే 6న రెండు సెషన్స్‌లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు ఒక సెషన్, మ ధ్యాహ్నం 2 నుంచి 5 వరకు ఒక సెషన్‌కు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణకు 110 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 109 కేంద్రాలు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాతలోపాటు 46 పట్టణాల్లోనూ హైదరాబాద్‌లో ఒక కేంద్రంలోనూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపుగా విద్యార్థులు కోరుకున్న కేంద్రాల్లోనే పరీక్ష కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఒకటిన్నర గంట ముందే అనుమతించడం జరుగుతుందని, నిర్దేశిత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాలలోకి అనుమతించే ప్రసక్తి లేదని అభ్యర్థులు ఈ విషయాన్ని స్పష్టంగా గమనించాలని ఆయన సూచించారు. ఎలక్ట్రికల్ ఉపకరణాలను పరీక్ష కేంద్రాలలోకి అనుమతించే ప్రసక్తి లేదన్నారు. ప్రతి విద్యార్థి హాల్ టికెట్‌తోపాటు బ్లూ ఆర్ బ్లాక్ పెన్నులను, ఐడి కార్డులను తీసుకురావాలని సూచించారు. మే 1 నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి, ఏప్రిల్ 29, ప్రభాత వార్త:**

శ్రీ సత్యసాయి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమీక్షా సమావేశాన్ని జిల్లాకలెక్టర్ టీఎస్‌చేతచేతన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వీరత్న, జిల్లా రవాణా అధికారి కరుణసాగర్‌రెడ్డి, మోటార్‌వెహికల్ ఇన్స్పెక్టర్ సంబంధిత అధికారుల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలలో మరణాల సంఖ్య తగ్గించలన్నారు. అలాగే మద్యంసేవించి వాహనాలను నడిపే వారిమీద కేసు నమోదు చేసి జైలు శిక్ష పడేట్టుచెయ్యాలన్నారు. ప్రమాదములు తరచుగా జరిగే ప్రదేశాలను ఒక కమిటీ ద్వారా గుర్తించి తగు చర్యలు తీసుకోవలని సూచించారు. గత సమావేశంలో సూచించిన విషయాలపై కార్యాచరణ గురించి చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా, మద్యం సేవించి వాహనాన్ని నడిపే వారిపైన పోలీస్ మరియు రవాణా శాఖ సమన్వయము తో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. జిల్లా విద్యాధికారి ద్వారా ప్రతి పాఠశాలకు సంబంధించిన ప్రైవేట్, స్కూల్ యాజమాన్యం నిర్వహించే బస్సులలో ఖచ్చితంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. వాహనం వెనక భాగమున సీసీ కెమెరా అమర్చే విధంగా డీఈఓ ద్వారా స్కూల్ యాజమాన్యాలకి ప్రత్యేక ఆదేశాలు జారీచే యాలని తెలిపారు. స్కూల్ పిల్లల తల్లి దండ్రులచేత సమావేశం నిర్వ హించి తగు జాగ్రత్తలు తీసుకునేలా స్కూల్ యజమాన్యంకు తెలియజేయాలన్నారు. అలాగేప్రైవేట్‌స్కూళ్ల యాజమాన్యంతో మరియుప్రైవేటు స్కూళ్ల లో చదివే పిల్లల తల్లిదండ్రుల తో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు, సంబంధిత శాఖలుఅందరు సమిష్టిగా కృషి చేసి రహదారి ప్రమాదలు తగ్గించాలన్నారు. సోమందేపల్లి మరియు పాలసముద్రం ప్రాంతంలో బ్లింకింగ్ లైట్లు పనిచేయడంలేదనీ, 15రోజుల్లో సమస్యను పరిష్కరించాలి అధికారులను ఆదేశించారు. స్రోమందేపల్లి జంక్షన్, లేపాక్షి ప్రాంతాల్లో పార్కింగ్ సమస్యలను పరిశీలించి సమస్యను పరిష్కరించాల న్నారు. లేపాక్షి, చిలమత్తూరు ప్రాంతంలో హిందూపురం వైపు సిగ్నలింగ్ పనిచేయడం లేదనీ, జిల్లాలో ద్విచక్ర వాహనాలు అధిక సంఖ్యలలో రోడ్డు ప్రమాదంలో జరుగుతున్నందున, యువతకు హెల్మెట్ వాడకంపై, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. పెనుకొండ శ్రీకృష్ణ దేవరాయ విగ్రహం జంక్షన్ సరైన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం, సైన్ బోర్డుల ఏర్పాటు మరియు జంక్షన్ ప్రాంతంలో రోడ్డువిస్తరణ అవకాశాలను తనిఖీచేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జాతీయ, రాష్ట్రరహదారులపై ఉన్నబ్లాక్ స్పాట్లను గుర్తించడం ప్రమాదాలను తగ్గించడానికి సంబంధిత విభాగాలతో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారుల కూడలిలో ధాబాలు మరియు రెస్టారెంట్లలో అన్నిచోట్ల సిసి కెమెరాలు, ఏర్పాటుచేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కదిరి మోటార్‌వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎన్‌హెచ్ఏ అధికారి భరత్, డిఇఓ క్రిష్టప్ప, డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, ఆర్అండ్‌బి ఎస్‌సి సంజీవరావు, పంచాయతీరాజ్ శాఖ మురళీమోహన్,ఆర్టీసీ జనరల్ మేనేజర్ మధుసూదన్ ల తోపాటు జిల్లాస్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ మరియు రోడ్ సేఫ్టీ కమిటీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అమరావతి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోపాటు పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



హాజరైన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

రాష్ట్ర రాజధాని అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఇతర మంత్రులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బ్యాంకర్లతో సుదీర్ఘంగా చర్చించి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలకు పూర్తి సహకారం అందించాలని లక్ష్యాలకు అనుగుణంగా రుణాలు మంజూరు చేయాలని సూచించినట్లు సమాచారం.

# టెక్స్‌టైల్ పార్క్‌లో ప్లాట్లను పొందిన పరిశ్రమల నిర్వాహకులు యూనిట్లను వెంటనే ప్రారంభించాలి

## జిల్లా కలెక్టర్

పరిశ్రమల నిర్వాహకులు ముందుకు వచ్చి వెంటనే తమ యూనిట్లను ఏర్పాటు చేయాలి... ప్రభుత్వవిప్ కాలవ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**రాయదుర్గం టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం టెక్స్‌టైల్ పార్క్‌లో ప్లాట్లను పొందిన పరిశ్రమల నిర్వాహకులు యూనిట్లను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వి, ఐఎఎస్ పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు లో సమావేశం మందిరంలో రాయదర్గంలో టైక్స్‌టైల్ పార్క్‌లో ప్లాట్లను పొంది గార్మెంట్ పరిశ్రమలను స్థాపించని యూనిట్ దారులతో ప్రభుత్వ విప్ మరియు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మట్లాడుతూ టైక్స్టల్‌పార్కులో ప్లాట్లనుపొందిన పరిశ్రమలనిర్వాహకులు తమ యూనిట్లను స్థాపించడం చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నదని, ఇక గడువు పొడిగింపు జరగదని, కావున ప్లాట్లుపొందినవారు వెంటనే తమపరిశ్రమలను టెక్స్టల్ పార్కులో స్థాపించడం ప్రారంబించాలని ఆదేశించారు. ప్లాట్‌లను పొందినా యూనిట్లను ప్రారంభించిన యూనిట్ దారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారు నిజంగా పరిశ్రమలను స్థాపించే ఉద్దేశ్యం కలిగి ఉన్నారా లేదా కనుక్కొని ఒక నివేదికను సమర్పించాలని జిల్లా చేనేత మరియు చౌలి జౌళి శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్లాట్లు పొందిన యూనిట్ నిర్వహకులు నిజంగా యూనిట్లను స్థాపించదలచినచో కొన్ని షరతులకు లోబడి ఒక ఆఫీడవిట్ సమర్పించి ఒకటి లేదా రెండు నెలల గడువును పొందాలని, గడువులోగా పరిశ్రమలను స్థాపించుట జరగనిచో ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు పొడగింపు మంజూరు చేయడం జరగదని వారి ప్లాట్లను వెంటనే రద్దు చేయడం జరుగుతుందన్నారు.అనంతరం ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రాయదుర్గంలో టెక్స్టైల్‌పార్కు ఏర్పాటు చేసేందుకు ఎన్నో కష్టాలకు ఓర్చి ప్రభఉత్వ అనుమతులు పొంది ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో తక్కువ ధరకు ప్లాట్లను కేటాయించడం జరిగిందని, నిర్వాహకులు ఎటువంటి చర్యలు తీసుకోనందున పార్కు యొక్క ఉద్దేశ్యం నెరవేరడం లేదన్నారు. పరిశ్రమల నిర్వాహకులు ముందుకు వచ్చి వెంటనే తమ యూనిట్లను వారు పొందిన ప్లాట్‌లలో ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభించాలన్నారు. యూనిట్లను ప్రారంభించక పోతే సదరు ప్లాట్లను రద్దుచేసి ఇతర ప్రాంతాల నుంచి ఇతర పరిశ్రమల నిర్వాహకులతో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు చర్యలఉ తీసుకోవడం జరుగుతుందని, తద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి, ఏపిఐఐసీ జోనల్ మేనేజర్ సుహానా సోనీ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసయాదవ్, అహుడ అధికారులు, రాయదుర్గం టైక్స్టల్‌పార్కు నందు ప్లాట్లు పొందిన గార్మెంట్ పరిశ్రమల నిర్వాహకులు మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వంటారెడ్డి పల్లిలో ఘనంగా పోలేరమ్మ జాతర

## రామ్మోహన్ చౌదరి నివాసంలో ఏర్పాటు చేసిన విందుకు హాజరైన తెదేపా ముఖ్య నేతలు

**కంబదూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

మండలంలోని వంటారెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం పోలేరమ్మ జాతరను ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా టిడిపిరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్ మోహన్ చౌదరి ఆహ్వానం మేరకు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, పరిటాల సునీత,పల్లె సింధూర రెడ్డి,దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షులు వెంకట శివుడుయాదవ్, దేవినేని వెంకటేష్, పోలేరమ్మ జాతరకు హాజరై రామ్మోహన్ చౌదరి నివాసంలో ఏర్పాటుచేసిన విందు అతిథ్యాన్ని స్వీకరించారు.



విందు అతిథ్యాన్ని స్వీకరిస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు

# అంగన్వాడీలకు కుళ్లిన గుడ్లు, సైజు లేని గుడ్లు సరఫరా

- ఆగ్రహం వ్యక్తం చేసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- రహమత్‌నగర్‌లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ
- పిల్లల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతారా అంటూ ఎమ్మెల్యే ఫైర్
- దీనిపై కచ్చితంగా చర్యలు ఉంటాయన్న ఎమ్మెల్యే





కుళ్లిన కోడిగుడ్లు, నాణ్యత లేని చిక్కిలు

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**



అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అంగన్వాడి కేంద్రాలకు కుళ్లిన గుడ్లు, సైజు లేని గుడ్లు సరఫరా చేస్తున్న సంఘటనపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీరియస్ అయ్యారు. ఇవాళ నగరంలోని రహమత్‌నగర్‌లో ఉన్న అంగన్వాడి కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ గుడ్లు, చిక్కీల నాణ్యతను పరిశీలించారు. అయితే ఇందులో సగం పైగా గుడ్లు సైజు లేనివి ఉన్నట్లు గుర్తించారు. అలాగే కుళ్లిన గుడ్లు కూడా ఉన్నట్లు తేలింది. మరోవైపు చిక్కీల నాణ్యత కూడా సరిగా లేకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలు ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతారా అంటూ ఫైర్ అయ్యారు. వీటిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరును నమోదు చేయకపోవటాన్ని ఎమ్మెల్యే గమనించారు. ఎందుకిలా చేస్తున్నారంటూ అక్కడున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీల్లో పిల్లలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు బెస్త అంజి, పద్మ, సాదిక్, ఆయా సాబ్, సనా తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈగల్ టీం -జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి(కలెక్టరేట్), ఏప్రిల్ 29, ప్రభాతవార్త**




పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా నివారణకై ఈగల్ టీం ను ప్రవేశపెడుతున్నట్లు జిల్లా కలెక్టరు టీ.ఎస్.చేతన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణా నివారణకు పోలీసు, ఫారెస్ట్, ఎక్సైజ్ శాఖలతో జాయింటు ఆపరేషను నిర్వహించాలని తెలిపారు.అలాగే మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా చేసే వారికీ వేసే శిక్షలు గురించి అందరికీతెలిసేలా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గంజాయి, ఇతర మత్తు పదార్థాల చెడు ప్రభావా లను వివరించాలని ఆయన ఆదేశిం చారు. విద్యా సంస్థలు వద్ద కూడా అవగాహన కార్యక్రమాలను నిర్వహిం చాలన్నారు. విద్యా సంస్థలలో ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో మంచి ఈగల్ టీమ్ ని ప్రవేశపెట్టడం జరుగుతుందని అందుకు సంబంధిత శాఖ అధికారులు అందరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను రూపు మాపడమే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లా మీదుగా రవాణా జరుగకుండా అన్ని శాఖలు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. లారీలు, బస్సులు, రైలు ద్వారా రవాణా చేస్తున్నవారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రవాణా చేస్తున్న వారితో పాటు వారి కుటుంబ నేపథ్యాన్ని పరిశీలిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. అవసరమైన చోట స్నిఫర్ డాగ్స్, చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

# అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళదాం....

- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయభేరీ మోగిద్దాం....
- పార్టీ శ్రేణులకు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పిలుపు





సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ , నూతనంగా ఏర్పడిన కమిటిలతో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్

**రాయదుర్గం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయభేరీ మోగిద్దామని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని వరసిద్ధి వినాయక కళ్యాణమండపంలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకొంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించాలని సూచించారు. గ్రామ, వార్డు స్థాయి నుండి పార్టీ కమిటిలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న వారికి పదవులు అప్పగిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెనుకపడ్డ రాయదుర్గం ప్రాంతానికి చేయూత నిస్తున్నారన్నారు. మన పరిస్థితిని వివరిస్తూ ఏదైనా కోరితే కాదనకుండా మంజూరు చేస్తూన్నారన్నారు. మన కష్టం, మనపట్ల ఆయనకున్న ప్రేమ అభిమానంతో రాయదుర్గంలో గత ఐదేళ్లుగా ఆగిన అభివృద్ధిని తిరిగి ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఏమీ కోరుకొంటున్నారో, ఏది చేస్తే వారికి మేలు జరుగుతుందో గుర్తించి అందుకు అనుగుణంగా పని చేసుకుపోతున్నామన్నారు. ఏది చేసినా స్థిరస్థాయిగా నిలిచిపోవాలన్నారు. ప్రజల ఆకాంక్షను గుర్తించి, వారి అభిప్రాయాలను గౌరవిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు వెళుతున్నామన్నారు. రాయదుర్గంలో బాలికల జూనియర్ కళాశాల, వంద పడకల ఆసుపత్రి, బిటిపికి క్రిష్ణ జలాల తరలింపు, ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి, పరిశ్రమల ఏర్పాటు, నాణ్యమైన విద్యుత్, తుంగభద్ర ఎగువకాలువ ఆధునీకరణ, అవులదట్ల బ్రాంచ్ కాలువ, రైల్వే బ్రిడ్జిల ఏర్పాటు, రహదారుల విస్తరణ, కొత్తగా తయారు రోడ్లు, గ్రామాల్లో సిమెంట్ రహదారులు ఇలా చెపుతుపోతే ఎన్నెన్నో ప్రజామోదమైన పనులను చేపట్టామన్నారు. వినతిపత్రాలు సమర్పించి ఊరకే కూర్చొటే పనులు జరగవన్నారు. సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులను పదేపదే కలిసి గుర్తు చేయటం వల్లనే సాధ్యం అవుతాయన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెవేర్చుతూ వస్తోందన్నారు. పేదలకు 3ఉచిత గ్యాస్ సిలెండర్లు, పించన్ రూ.3వేలకు పెంపు అమలు చేశామన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం అమలు చేయబోతున్నామన్నారు. మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మనదేనని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన ప్రాంతం పట్ల ఉన్న ప్రత్యేక అభిమానము, మనకష్ట కలిసి రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా కలసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.